విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 24, ఆగస్టు -2025 4 పేజీలు

కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యం..

మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష విమర్శ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు చేసింది ఏమి లేదని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష అన్నారు. శనివారం కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం నివాస కార్యాలయం నందు విలేకర్ల సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రజలకు చేసింది శూన్యం.. మానవత్వం లేని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. సామజిక పెన్షన్ లకు చంద్రబాబు కొత్త భాష్యం చెప్పారు..కూటమి ప్రభుత్వం వచ్చాక పెన్షన్లు తొలగించడం జరుగుతుందన్నారు. వెయ్యి రూపాయలు పెంచడం కోసం కోతలు పెడుతోందన్నారు. జగన్ హయాంలో 66లక్షల 34వేలు మందికి పెన్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం

2 లో

స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వామ్యంకండి

అన్నమయ్యజిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపు

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపునిచ్చారు. శనివారం కలకడ మండల కేంద్రంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం విస్తృతంగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలందరూ పరిశుభ్రత పట్ల మరింత చైతన్యం కలిగి స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములవ్వాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలంలో పాటించాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని ఆయన చెప్పారు. జూలై చివరి వారం నుంచి జిల్లాలో వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీరు నిల్వ ఉంటే దోమలు, ఇతర కీటకాలు విస్తరించి మలేరియా,

2 లో

ఉద్యోగాల పేరిట ఘరానా మోసం..?

ఓ ప్రభుత్వ ఉద్యోగి చేతివాటం..లక్షలాది రూపాయలు వసూలు

విశాలాంధ్ర-పులివెందుల: ఉద్యోగాల పేరిట ఘరానా మోసం చేసిన దందా వెలుగులోకి వచ్చింది. . ఉద్యోగాలు ఇప్పిస్తాంటూ కొంత మంది వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న హేమలత తమను మోసం చేసిందని బాధితులు చెబుతున్నారు. ఆ మేరకు కలెక్టరు, ఎస్పీలకు ఫిర్యాదు చేసినట్లు వారు వెల్లడించారు. బాధితులు తెలిపిన మేరకు దందా వివరాలిలావున్నాయి. పులివెందుల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పనిచేస్తున్న సర్వేయర్ హేమలత ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ లక్షల్లో దండుకుంది. పులివెందుల పట్టణంలోని కొంతమంది వ్యక్తుల దగ్గర ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ వారి వద్ద నుండి లక్షలు వసూలు చేసింది. చదువుకున్న పిల్లల తల్లిదండ్రులను ఎంచుకొని వారిని నమ్మించి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ వారి వద్దనుండి లక్షల్లో డబ్బులు వసూలు చేయడం ఆ మహిళా ఉద్యోగి టార్గెట్ చేసుకుంది. దొంగ అపాయింట్మెంట్లు వారి చేతికిచ్చి ఒక నెలపాటు ఆమె చెప్పిన ప్రదేశంలో పని చేసేటట్లు చేసింది. నెలలు, సంవత్సరాలు

గడుస్తున్నా జీతాలు ఇవ్వకుండా ఆమె సమాధానం కూడా చెప్పకుండా ఉండటంతో అనుమానం వచ్చింది. ఇదేమని తల్లిదండ్రులు అడుగుతే వారిని బెదిరిస్తూ మీకు చేతనైంది చేసుకోండంటూ చెబుతుండటంలతో మోసపోయిన తల్లిదండ్రులు విలేకరుల వద్ద గోడను వెళ్లబుచ్చుకున్నారు. డబ్బులు అడుగుతే మా పైనే కేసులు పెడుతోందని ఇస్లాపురంకు చెందిన ఉస్మాన్ భాష, భాకరాపురం చెందిన సుగుణమ్మలు వాపోయారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ హేమలత వెనకాల కొందరు అధికార రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయన్నారు. గతంలో ప్రస్తుత ప్రతిపక్షపార్టీకి చెందిన ఓ నేత వద్ద పంచాయతీ జరిగిందని, అందుకు మా దగ్గర డబ్బు తీసుకున్నట్లు పలానా తేదీన డబ్బు చెల్లిస్తానంటూ ఒక అగ్రిమెంట్ కూడా రాసి ఇచ్చిందన్నారు. అగ్రిమెంట్ తేదీ దగ్గర పడడంతో ప్రస్తుతం అధికార పార్టీకి చెందిన ఓ నాయకుని దగ్గరికి వెళ్లి ఆశ్రయం కోరిందని వారు ఆమెకు సహకారం అందిస్తామని మేము చూసుకుంటామని హామీనిచ్చారన్నారు. తమ పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తానని హేమలత చెప్పడంతో లక్షల రూపాయలు డబ్బులు ఆమెకు ఇచ్చామన్నారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తానని రియాజ్ అనే పిల్లవాడికి సంబంధించిన మూడున్నర లక్ష రూపాయలు, మహేశ్వర్ రెడ్డి అనే పిల్లవాడికి సంబంధించిన ఆరున్నర లక్షల రూపాయలు హేమలత చేతికి ఇచ్చామన్నారు. తమ పిల్లలు చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాలు రాక ఖాళీగా ఉన్నారనే భావంతోనే భావించి ఉద్యోగం వస్తుందనే ఆశతో డబ్బులు హేమలతకు చెల్లించాం అని వారు వాపోయారు . కానీ ఇప్పుడు హేమలత ఏమాత్రం పొంతన లేని సమాధానం

2 లో

ఒంగోలులో శనివారం జరిగిన సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగిన మహా ప్రదర్శనలో కడప, అన్నమయ్య జిల్లాల సిపిఐ శ్రేణులు భారీగా పాల్గొన్న దృశ్యం

వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయాన్ని

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం - ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా బ్రహ్మంగారిమఠం అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ తీర్థయాత్ర పునరుజీవనం మరియు ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడాలని కోవాలని కేంద్ర ప్రోత్సహించాడానికి చాలా అవసరం ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మద్దతుతో ప్రత్యేకంగా చొరవ చూపిస్తున్నామని అందులో భాగంగానే ఆలయానికి 45 కోట్లు నిధులతో ప్రత్యేకంగా డ్రైనేజ్ కాలువలు భక్తులకు సౌకర్యం మరుగుదొడ్లు శ్రీ కక్కయ్య స్వాముల వారి ఆలయం పోలేరమ్మ గుడి స్వామి నివాసం గృహం చుట్టుపక్క ప్రాంతాలను అభివృద్ధి కోసం ప్రత్యేకంగా విద్యుత్ స్తంభాలను లైటింగ్ ఏర్పాటుకు కేంద్ర రాష్ట్రప్రభుత్వం ఆమోదం తెలిపాయని త్వరలో అభివృద్ధి పనులకు శ్రీకారం చూస్తామని అందులో భాగంగానే రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురు ప్రసాద్ జిల్లా దేవ దాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్,

2 లో

ఘరానా మోసం.?

(మొదటి పేజీ తరువాయి)

చెబుతుండన్నారు.తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికారం చెలాయిస్తూ తిరిగి మా పైనే కేసులు పెడుతూ తమనే బెదిరిస్తోందని వారు ఆరోపించారు. గతంలో బాధితులమంతా కలెక్టర్ కు, ఎస్పీ కి, పులివెందుల పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు తమకు సర్వేయర్ హేమలతకు సంబంధించిన వ్యక్తుల నుండి ప్రాణహాని ఉందని తెలిపారు. తమకు ప్రాణ రక్షణ కల్పించాలని వారు కోరారు.

హేమలత వివరణ

ఈ విషయమై హేమలతను విశాలాంధ్ర విలేకరి వివరణ కోరగా, తాను ఎవ్వరి వద్ద డబ్బులు తీసుకోలేదన్నారు. తాను ఎవరికి ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పలేదన్నారు. ఇదంతా కన్సల్టీ ద్వారా జరిగిందన్నారు. కన్సల్టీకే డబ్బులు ఇచ్చారని, వాళ్లే డబ్బులిస్తారని అంతకు మించి తనకు ఎలాంటి సబంధంలేదన్నారు. కావాలనే తనను అవమానానికి గురిచేస్తున్నారని హేమలత ఆవేదన వ్యక్తంచేశారు.

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం - ఎమ్మెల్యే పుట్టా

(మొదటి పేజీ తరువాయి)

మల్లికార్జున ప్రసాద్ కలిసి అభివృద్ధి ప్రాంతాలను ఏపీ టూరిజం శాఖ అధికారులతో కలిసి పరిశీలన చేపట్టడం జరిగిందని అభివృద్ధికి అందరు సహకరించాలని ఆయన తెలిపారు. త్వరలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని గతంలో ఉన్న వ్యాపారవేత్తలకు రూములను ఏర్పాట్లు కూడా చేస్తామని గతంలో జరిగిన అభివృద్ధి పనులు కూడా చూసి అధికారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయం అధికారి శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్యవారి, ఏపీ టూరిజంశాఖ డిఈ, శ్రీనివాసులయాదవ్, విజయ కుమార్, పంచాయతీరాజ్ శాఖ, డిఈ మధుసూదన్ రావు, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర,టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్, యల్లటూరి సాంబశివరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి ఏసురెడ్డి శ్రీనివాసులురెడ్డి, పూజ శివ యాదవ్, బిజెపి చంద్ర ఓబుల్ రెడ్డి, ఆయకట్టు చైర్మన్ లగసాని వీరయ్య యాదవ్, పుట్టా ప్రభాకర్ యాదవ్, సర్పంచ్‌లు చిలమాల నారాయణ యాదవ్, వేమి రెడ్డి ముని రెడ్డి, మల్లెల బాలకృష్ణ, దివంగత మఠాధిపతులు కుమారులు వెంకటాద్రి స్వామి భద్రయ్య స్వామి వీరభద్రయ్య, దివంగత మఠాధిపతులు రెండో భార్య మారుతి మహాలక్ష్మి వారి కుమారుడు నరసింహులు గౌడ్, సుధాకర్ యాదవ్, వివిధ శాఖ అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వామ్యంకండి

(మొదటి పేజీ తరువాయి)

డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులను నివారించేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావడం అత్యవసరమని కలెక్టర్ తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి ఎక్కడా నీరు నిల్వ లేకుండా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. సచివాలయాలు, పంచాయితీలు, మున్సిపాలిటీల పారిశుద్ధ్య సిబ్బందితో పాటు ప్రజలందరూ కలసికట్టుగా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ అమలుపై ప్రజలందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్, ఎంఈఓ, పంచాయితీరాజ్ ఇంజనీర్, ఏఎన్ఎంలు, ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యం..

(మొదటి పేజీ తరువాయి)

వచ్చాక 62.19లక్షలకు తగ్గించిందన్నారు. 4లక్షల పెన్షన్ కోత పెట్టిన కూటమి ప్రభుత్వం రీ వెరిఫికేషన్ పేరిట దివ్యాంగులకు పెన్షన్స్ కోత పెట్టింది అనేక సంవత్సరాలుగా పెన్షన్ తీసుకుంటున్న వారిని తొలగించారు.. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న దివ్యాంగుల పెన్షన్స్ రీ వెరిఫికేషన్ పేరిట తొలగిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు.. 100% శాతం వైకల్యం ఉన్నట్లు అప్పటి టీడీపీ హయాంలో సదరన్ సర్టిఫికెట్స్ ఇచ్చారు..అప్పుడు ఎక్కువగా ఉన్న వైకల్యం ఇప్పుడు ఎలా తగ్గిందో సమాధానం చెప్పాలన్నారు. అప్పటి టీడీపీ హయాంలో ఇచ్చిన వికలత్వ సర్టిఫికెట్స్ ఇప్పుడు ఎలా ఫేక్ అవుతుంది.. అంటే టీడీపీనే ఫేక్ సర్టిఫికెట్స్ ఇచ్చారా. అని ప్రశ్నించారు. పెన్షన్స్ విషయంలో స్పీకర్, మంత్రి కొండపల్లి మాట్లాడుతున్న తీరు బాధాకరం..గత ప్రభుత్వంలో దొంగ సర్టిఫికెట్ ఇచ్చారని వాటిని తొలగించామని చెబుతున్నారు..టీడీపీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న హయాంలోనే ఆ సర్టిఫికెట్స్ జారీ చేశారు.. 12ఏళ్లుగా తీసుకుంటున్న పెన్షన్స్ కావాలనే కోత పెట్టారు..మనసు మానవత్వం లేని ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం.. వైకల్యం ఉన్న వారికి పెన్షన్స్ తొలగించడానికి కూటమికి మనసు ఎలా వచ్చింది..గత టీడీపీ హయాంలో 39లక్షలు ఉన్న పెన్షన్స్ జగన్ హయాంలో 64లక్షలకు పెంచడం జరిగిందన్నారు.ఈ ప్రభుత్వం కోతల ప్రభుత్వం....ప్రతీ పథకంలో కూడా కోతలే పెడుతుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బసవరాజు, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి చాక్లెట్ గౌస్, కో ఆప్షన్ సభ్యులు జహీర్, కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, అజ్మతుల్లా, డిష్ జిలాన్, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తోటా కృష్ణ, జిల్లా కార్యదర్శులు రమేష్ రెడ్డి, జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు అహ్మద్ సాజన్, మునిశేఖర్ రెడ్డి, నగర ఉపాధ్యక్షుడు అమరేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అధ్యక్షుడు వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రకాశం పంతులు స్పూర్తి ప్రదాత

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్వాతంత్ర్య సమర యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు స్పూర్తి ప్రదాత అని, భవిష్యత్ తరాలకు ఆదర్శ ప్రాయులని నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని విజి ఆర్ఎస్ మీటింగ్ హాల్‌లో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి...మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరుగుతోందని అన్నారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సమాజం కోసం అంకిత భావంతో పనిచేశారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్య మంత్రిగా పని చేసిన టంగు టూరి ప్రకాశం పంతులు నిరుపేద కుటుం బంలో పుట్టి, కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకరని అన్నారు..ఆయన పేరు మీద రాజమండ్రిలో ప్రకాశం బ్యారేజ్ నిర్మించారని నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. ఆయన జ్ఞాపకార్థం ఒంగోలు జిల్లా కు ప్రకాశం అనే పేరు పెట్టడం జరిగిందన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 23 ఆగస్టు 1872 వ సంవత్సరంలో మద్రాస్ ప్రెసిడెంట్ (ఇప్పటి ప్రకాశం జిల్లా) ఒంగోలు నగరంలోని వినోదయ రాయుని పాలెం అనే గ్రామంలో సుబ్బమ్మ, గోపాలకృష్ణయ్య అనే దంపతులకు జన్మించారని అన్నారు. ప్రకాశం పంతులు జీవితం ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు.తొలుత జ్యోతి ప్రజ్వలన కావించి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి కిరణ్ కుమార్,స్టెప్ సీఈవో సాయి గ్రేస్, ఐసిడిఎస్ అధికారిని రమాదేవి, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యను అభ్యసించి లక్ష్యాలను చేరుకోవాలి :సిఐ యుగంధర్

విశాలాంధ్ర - పీలేరు: పీలేరు పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలలపై పీలేరు పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు.విద్యార్థిని విద్యార్థుల పట్ల పాఠశాలలకు వెళ్ళే సమయంలో ఎవరైనా ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తించిన, అనవసరంగా రాద్ధాంతం సృష్టించిన ఎంతటి వారినైనా సరే కఠిన చర్యలు తప్పవని పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ హెచ్చరించారు. విద్యార్థినీ, విద్యార్థులు ధైర్యంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి పాఠశాలలో చదువుకొని తమలక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.ఎవరిపైన, ఎలాంటి అనుమానాలు ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.శనివారం ప్రభుత్వ పాఠశాల దగ్గర అనుమానంగా ద్విచక్ర వాహనాలలో తిరుగుతున్న ఆకతాయిలను విచారించి వారికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు.

లబ్ధిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేయాలి - సబ్ కలెక్టర్ భావన

విశాలాంధ్ర -రాజంపేట : చౌక దుకాణ డీలర్లు అందరూ లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరుకులను పంపిణీ చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన తెలిపారు. శనివారం రాజంపేట పట్టణంలోని 7వ చౌక దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు తిరిగి సాయంత్రం మూడు గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు రేషన్ సరుకులను కార్డుదారులకు అందించాలని చెప్పారు. అదేవిధంగా ప్రతి నెల 26వ తేదీ నుంచి నెలాఖరు వరకు 65 సంవత్సరాలు నిండిన వారందరికీ రేషన్ సరుకులను ఇంటింటికి తీసుకెళ్లి ఇవ్వాలని చెప్పారు. అలాకాకుండా కార్డుదారులను చౌక దుకాణాల చుట్టూ తిప్పించుకుంటూ రేషన్ సరుకులు ఇవ్వకపోతే అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తహసిల్దార్ పీరు మున్ని, చౌక దుకాణ డీలర్ జి. సుగుణ, ఎన్ఫోర్స్మెంట్ డీటీ రవి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు అవగాహన

విశాలాంధ్ర-సుండుపల్లె : మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీలో రైతు సేవ కేంద్రంలో మామిడి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని హార్టికల్చర్ ఉద్యానవన శాఖాధికారి వనిత మాట్లాడుతూ మామిడి కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఎరువులు వాడకం,దున్నక విధానము కొమ్మల కత్తిరింపు, వంటి అంశాలపై శనివారం మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.రైతులకు కావాల్సిన తారాపాలు పట్టా,కత్తెర రంపాలు అడగడం జరిగినది అలాగే గత సంవత్సరం ఇన్సూరెన్స్ రైతులు కట్టడం జరిగింది ఆ ఇన్సూరెన్స్ మంజూరు అయిందని చెప్పడం జరిగింది తప్పకుండా ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయి ఎంత వచ్చేది త్వరలో చెబుతామని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి వనిత,శాస్త్రవేత్త రేణుక ప్రసాద్ రెడ్డి,ఉద్యాన సహాయకులు రెడ్డప్పరెడ్డి, ఉత్తమ ఆదర్శ రైతు అమ్మునాయక్, రైతులు పాల్గొన్నారు.

ప్రతిభావంతుల విద్యార్థినిలకు స్కాలర్షిప్ ప్రశంసాపత్రాలు ప్రదానం

విశాలాంధ్ర-రాయచోటి:ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థినిలకు స్కాలర్షిప్, ప్రశంసా పత్రాలను జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతులమీదుగా అందజేశారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో క్రెడిట్ యాక్సెస్ ఇండియన్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన ప్రతిభావంతులైన 8 మంది విద్యార్థినిలకు ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున కలెక్టర్ విద్యార్థినిలకు అభినందిస్తూ స్కాలర్షిప్, ప్రశంసాపత్రాలను అందజేశారు.స్కాలర్షిప్ అందుకున్న విద్యార్థినిలు మదనపల్లి ఎ.పూజిత, 10వ తరగతి, ములకలచెరువు పి.తేజస్విని, ఇంటర్మీడియట్ 1వ సంవత్సరం, చౌడేపల్లి ఇ.భావ్య శ్రీ 10వ తరగతి, చౌడేపల్లి బి.రెడ్డి రాణి, 10వ తరగతి, కదిరి ఎస్.సాదిక, 10వ తరగతి, బి.కొత్తకోట పి.పల్లవి, 10వ తరగతి. ఈ కార్యక్రమంలో సంస్థ తరుపున డివిజనల్ మేనేజర్ ఎం.జగదీష్, ఏరియా మేనేజర్ హనుమంతయ్య, సుంకన్న, బ్రాంచ్ మేనేజర్ మధు సుధన్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ..

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం మండలంలోని ఎరువుల దుకాణాలను శనివారం ప్రత్యేక అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రోషన్, విజిలెన్స్ విసి సుధాకర్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి, మండల వ్యవసాయ అధికారిని సరస్వతి దుకాణాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపర చర్యలు తప్పవని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్‌లో మండల వ్యాప్తంగా 291 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందని నరసింహారెడ్డి, సరస్వతి వివరించారు. నిబంధనలను అతిక్రమిస్తే దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని వారు హెచ్చరించారు. యూరియా కొరత ఉందన్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దని వారు సూచించారు. రైతులకు అవసరం ఉన్న మేరకు యూరియా సరఫరా చేస్తారని వారు స్పష్టం చేశారు.

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ పేర్కొన్నారు. మండల లీగల్ సర్వీస్ కమిటీలో భాగంగా శనివారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో హాస్టల్ వసతిగృహాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. 10 తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మాధ్యమిక చదువులోనే ఉజ్వల భవిష్యత్తును పెంపొందించవచ్చని, బాగా చదివి ఐఏఎస్, ఐపీఎస్, జడ్జి లాంటి ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరు పదవ తరగతి, ఇంటర్ ఇంటర్మీడియట్లో మంచి మార్కులు సాధిస్తే మంచి కాలేజీల్లో సీటు వస్తుందన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని, పొరపాటున ప్రమాదం జరిగితే కేసులు నమోదయితాయని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల:పులివెందుల పరిధిలోని శ్రీరాముల పేటలో వెలసిన కోదండ రామాలయంలో సుమారు 145 రోజులపాటు చేపట్టిన భాగవత సప్తాహం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదిన భాగవత సప్తాహం ప్రారంభమైంది. ప్రతిరోజు సాయంత్రం నాలుగున్నర నుంచి 6 గంటల వరకు భాగవత పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రావణమాసం చివరి శనివారం వేకువ జామున భగవద్గీత పారాయణం చేశారు. కార్యక్రమంలో భాగవత భక్త సమాజం అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సభ్యులు, చింతల జూటూరు రమణారెడ్డి, గంగిరెడ్డి, లక్ష్మీరెడ్డి, సోమేష్, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లె : కుటుంబ సమస్యలతో మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం గుర్రంకొండ మండలం లో జరిగింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని చెర్లోపల్లి కి చెందిన శివ భార్య పవిత్ర (26) కుటుంబ సమస్యలపై గొడవపడింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. గుర్రంకొండ పోలీసులు విచారణ చేస్తున్నారు.

దేవరకోనలో నలచరిత్ర పఠనం

విశాలాంధ్ర-లింగాల:లింగాల మండలం వెలిదండ్ల పంచాయతీ దేవరకోనలో వెలసిన శ్రీ వరదరాజ స్వామి ఆలయంలో నలచరిత్ర పఠనం చేశారు. శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకొని భాగవత భక్త సమాజం అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బోగాది బాల గంగమ్మ, దత్త రాజ మునీంద్ర స్వామి, ఎగువపల్లి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిద్దె మెట్లపై నుంచి పడి మహిళ పరిస్థితి విషమం

విశాలాంధ్ర-మదనపల్లె : మిద్దె మెట్లపై నుంచి పడి మహిళ పరిస్థితి విషమంగా మారింది. ఈ సంఘటన శనివారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. కోళ్ళబైలు పంచాయతీ, జగన్ కాలనీ చెందిన రామకృష్ణ భార్య గంగాదేవి (60) మిద్దె పైకి వెళ్లి, బట్టలు ఆరేసి దిగుతుండగా మెట్లపై నుంచి కాలు జారి కింద పడిపోయింది. దీంతో ఆమె తలకు బలమైన గాయాలు కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని వెంటనే మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఐసీయు కు తరలించారు. తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.

దోమల నియంత్రణ - మనందరి బాధ్యత

విశాలాంధ్ర-సింహాద్రిపురం: దోమల నియంత్రణ మనందరి బాధ్యతని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని బిదినంచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గురిజాలను శనివారం ఆయన పర్యటించారు. దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించి, ఆశా కార్యకర్తల నిర్వ హిస్తున్న లార్వా సర్వే ను తనిఖీ చేశారు. సిద్దయ్య మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలని, ఎవరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చెయ్యాలన్నారు. , ప్రజలకు దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని, తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల దగ్గర టార్చ్ లైట్ తో లార్వాను గుర్తించాలని ప్రతి ఒక్కరు దోమతెరాలు వాడాలన్నారు. అలాగే అని,ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్ వి. హెచ్.ఎన్.పద్మావతి, హెల్త్ సూపర్ వైజర్. లక్ష్మీదేవి.ఆరోగ్య కార్యకర్త రామాదేవి సి. హెచ్.ఓ. లీలా ఆశా కార్యకర్త,పద్మావతి, రాజారంగమ్మ పాల్గొన్నారు.

వెలిదండ్లలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-లింగాల :మండలంలోని వెలిదండ్ల గ్రామ పంచాయతీలో శుక్రవారం స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రమాదేవి , మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు రెడ్డి లు పాల్గొన్నారు. గ్రామంలో శుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో ఎంపీడీవో స్వచ్ఛాంధ్ర సాధనలో భాగమవుతూ పర్యావరణాన్ని కాపాడతాం అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమాదేవి మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కేవలం ఒక రోజు కార్యక్రమం కాకుండా ప్రతీ ఒక్కరూ తమ జీవితంలో అలవాటు చేసుకోవాలి. పరిశుభ్రమైన గ్రామమే అభివృద్ధికి పునాది. విద్యార్థులు, యువత ముందుండి ఈ కార్యక్రమాల్లో పాల్గొంటే భవిష్యత్తు తరాలకు స్వర్ణాంధ్ర నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో సచివాలయం,పంచాయతీ సిబ్బంది, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో శనివారం ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ మాధవ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో పుట్టినా కూడా ఉన్నతంగా చదువుకున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు నియమితులయ్యారు. ఆయన పాలనా కాలంలో ప్రముఖమైన అభివృద్ధి నిర్మాణాలు అయినటువంటి విజయవాడ వద్ద కృష్ణానది పై బ్యారేజీ నిర్మాణం పనులు, ఎస్వీయూ స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం జరిగాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజేష్, ఇంజినీర్ శ్రీకాంత్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, డాక్టర్ ప్రదీప్ కుమార్, కుమారి మాధవి, కె. సుబ్బారెడ్డి, ఎన్. వి. సుబ్బారెడ్డి, పి.డి డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..

విశాలాంధ్ర-కడప : స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆగస్టు మాసంలోని మూడవ శనివారం పరిసరాలు పరిశుభ్రత, కీటక జనిత వ్యాధులు, మరియు వర్షాకాలంలో వచ్చే వ్యాధులను నివారించుటకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అందులో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం చుట్టూ దోమలను నిర్మూలించుటకు స్ప్రేయింగ్ చేయించారు. చుట్టూ పరిసరాలను పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వర కుమార్, డాక్టర్ రవి బాబు, డాక్టర్ శశిభూషణ రెడ్డి, డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, మనోరమ డిఎంఓ, డి.భారతి డెమో మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నగర పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జ్ జయ చంద్రారెడ్డి

విశాలాంధ్ర-బి.కొత్తకోట : రాష్ట్ర స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్రప్రదేశ్ లో భాగంగా శనివారం బి. కొత్తకోటలో ఆయన పాల్గొన్నారు నగర పంచాయతీ నుండి బైపాస్ రోడ్డు గుండా దిగవబస్టాండ్ జ్యోతి చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు అక్కడ మానవహారంగా నిలబడి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ ను పాటించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా రూపుమాపాలన్నారు. దీంతో ప్రజలు అనారోగ్య పాలు కాకుండా ఆరోగ్యంగా ఉంటారని ఎలాంటి జబ్బులు సోకకుండా శుభ్రతతో నిర్మూలన చేయవచ్చన్నారు. నగర పంచాయతీలో నీటి కొరత లేకుండా చేస్తామని అలాగే సిసి రోడ్లు మురికినీటి కాలువలు విద్యుత్ దీపాలు కరెంట్ లేని కాలనీలకు కరెంటు సదుపాయం ఏర్పాటు చేసి అభివృద్ధి బాటలో నడిపిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పల్లవి ఎంపీడీవో కృష్ణవేణి. పట్టణ టిడిపి అధ్యక్షులు బంగారు వెంకటరమణ నాయకులు బాయిగడ్డ శివరామిరెడ్డి దాదం లోకనాథ్ రెడ్డి దేరంగుల ఓబులేసు సంకు రామచంద్ర చావిడి కిట్టన్న ఎండి మస్తాన్ దేరంగుల నారాయణ ఆది ఇమామ్ సాబ్ జనసేన నాయకులు చింతల కిరణ్ అధికారులు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

విశాలాంధ్ర-రాయచోటి:ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అడుగుజాడలు అందరికీ ఆదర్శం కావాలని డిఆర్ఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జన్మదిన వేడుకలను రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు ముందుగా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కలెక్టరేట్ సెక్షన్ ల సూపరింటెండెంట్లు, రాయచోటి ఎమ్మార్వో, కలెక్టర్ కార్యాలయపు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పూర్వీకుల ఆస్తి కబ్జా.. నకిలీ పత్రాల సృష్టి

విశాలాంధ్ర-మదనపల్లె : పూర్వీకుల నుంచి తమకు సంక్రమించిన ఆస్తిని కొందరు నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేయాలని చూస్తున్నారని, తమకు అధికారులు న్యాయం చేసి ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీరుగట్టువారి పల్లెకు చెందిన బాధితులు మంజునాథ్, శ్రీనివాసులు, నారాయణ, వెంకటరెడ్డి, అలివేలమ్మలు మాట్లాడుతూ మా తాత మొండి గంగన్నకు కోళ్లబైలు పంచాయితీలో 1966 లో సర్వే నెంబర్ 605/6 లో 2.88 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం పట్టా ఇచ్చిందన్నారు. మా తాత కాలం నాటి నుంచి ఇప్పటివరకు తమకు వారసత్వంగా వచ్చిన ఆ స్థలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. అయితే స్థానికంగా ఉన్న మురళి అనే వ్యక్తి మిలిటరీ పట్టా అంటూ నకిలీ పత్రాలు సృష్టించి, సర్వే నెంబర్లు మార్చి, రిజిస్టర్ అయ్యిందంటూ బుకాయిస్తూ మా భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని తెలిపారు. నకిలీ పట్టాలు సృష్టించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కూటమి నేతలను విమర్శించే స్థాయి ధ్రువకు లేదు: బిజెపి

విశాలాంధ్ర-పులివెందుల: కూటమి నాయకులను విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ధ్రువ కుమార్ రెడ్డికి లేదని బిజెపి నేతలు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, అనిల్ కుమార్ లు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేంపల్లిలో అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నా లేదనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ఇటీవల పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా దక్కకపోవడం ధ్రువ గుర్తుపెట్టుకోవాలన్నారు.అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ధ్రువ కుమార్ రెడ్డి కుళ్లు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ధ్రువ కుమార్ రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని వారు హితవు పలికారు.

టంగుటూరి అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రస్తుత సమాజంలోని ప్రజలు యువకులు విద్యార్థిని విద్యార్థులు టంగుటూరి ప్రకాశం పంతులు అడుగుజాడల్లో నడవాలని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి కోరారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పల్ వి .బాలాజీ , వైస్ ప్రిన్సిపాల్ వి. వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ అధికారి కే.రెడ్డయ్య వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

వ్యక్తిగతతో పాటు పరిసరాల పరిశుభ్రత పై బాధ్యత ఉండాలి

రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన పిలుపు

విశాలాంధ్ర -రాజంపేట : స్వర్ణాంధ్రు స్వచంద్ర కార్యక్రమంలో సమాజంలోని ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రత పై బాధ్యత కలిగి ఉండాలని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన పిలుపునిచ్చారు. శనివారం రాజంపేట మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సబ్ కలెక్టర్ భావన ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర పై నిర్వహించిన ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వర్ణాంధ్రు స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేయాలని తెలిపారు. శుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛత అవినీతి నిర్మూలనలో ప్రజలు అధికారులు భాగస్వాములు కావాలని తెలిపారు. ప్లాస్టిక్ వాడకుండా ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టి ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఇంటి దగ్గరికి చెత్త వాహనాలు వస్తున్నాయని, ఇంటిలోనే తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి చెత్త బండి వారికి ఇవ్వాలని చెప్పారు. అనంతరం మున్సిపల్

కార్యాలయం నుండి ఆర్ అండ్ బి బంగ్లా వరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సహదేవరెడ్డి మాట్లాడుతూ రాజంపేట పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని తెలిపారు. చివరగా మున్సిపల్ కార్యాలయంలో అధికారులు కార్మికుల చేత సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన దగ్గరుండి మురికి కాలవల్లో మురికిని తీయించి స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, మెప్మా అధికారులు, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-గాలివీడు : మండలంలోని నూలివీడు గ్రామంలో మిరపలో సమగ్ర సస్యరక్షణపై కేవికే ఉద్యాన శాస్త్రవేత్త డా. ఎస్. మానస రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారు దశ నుంచే సస్యరక్షణ చర్యలను పాటించాలని, సమగ్ర సస్యరక్షణ చర్యలలో భాగంగా కంచె పంటలు, జిగురు అట్టల వాడకం,ఎరువుల యాజమాన్యం ద్వారా పురుగుల నియంత్రణ వంటి విషయాలను తెలియజేశారు. మండల ఉద్యాన అధికారిణి సింధూరి మాట్లాడుతూ రైతులు సమగ్ర యాజమాన్యం పాటించవలసిన ఆవశ్యకతను గురించి కూలంకుషంగా వివరించారు. ఉద్యాన శాఖలో ఉన్న రాయితీల గురించి రైతులకు తెలియజేశారు.

వినాయకుని నిమజ్జనానికి పటిష్టబందోబస్తు

విశాలాంధ్ర-సిద్ధవటం : వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో వినాయకుని విగ్రహాలు పెట్టేందుకు ప్రతి ఒక్కరు అనుమతులు తీసుకొని కమిటీ సభ్యులు బాధ్యతగా వహించి ప్రశాంతత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరు వినాయకుని పండుగ జరుపుకోవాలని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు శనివారం మాట్లాడుతూ ఆగస్టు 27 న వినాయకుని పండుగ సందర్భంగా సిద్ధవటం హై లెవెల్ వంతెన సమీపంలో వినాయకుని నిమజ్జనానికి,2 భారీ క్రేన్లు ఏర్పాటు చేసి రాత్రి వేళలో నిమజ్జనానికి ఆటంకం లేకుండా చేయాలన్నారు.

మారుమూల ప్రాంతాలలో న్యాయ సేవలందించాలి :మహేష్

విశాలాంధ్ర- పీలేరు: జాగృతి అనగా మారుమూల ప్రాంతాలలో ఉండే ప్రజలకి న్యాయ సేవలు అందించడమే వాటి యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ స్కీము 2025 ప్రారంభం చేశారని 11 అదనపు జిల్లా జడ్జి ఏ. మహేష్ అన్నారు.. ఈ స్కీం ద్వారా జడ్జి చైర్పర్సన్గా, ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ నుండి ఒక అధికారిని మెంబర్ గా ఆదేశాలు చేయడం జరిగింది. రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి తహసీల్దార్ పోలీస్ డిపార్ట్మెంట్ నుండి సీఐ, ఎంపీడీవో, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్, పోస్టల్ డిపార్ట్మెంటు నుండి ఇన్స్పెక్టర్, బ్యాంక్ నుండి మేనేజర్ అధికారి, ఇద్దరు న్యాయవాదులు, నలుగురు పారా లీగల్ వాలంటీర్లు, పీలేరు రైల్వే స్టేషన్ అధికారి, ఇలా ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ నుండి అధికారులు నియమించి, అందుతున్న స్కీములు, న్యాయ సేవ యొక్క టోల్ ఫ్రీలు, మీ ఆఫీసులో డిస్ప్లేలో చూపించాలని, మారుమూల ప్రాంతాలలో సమస్యలు ఉంటే వాటిని అధికారులు పరిష్కరించాలని, వాటిని వెంటనే నివృతి చేసే విధంగా పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తెలిపిన ప్రతి ఒక అధికారి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యలకే పెద్దపీట :మదన్మోహన్

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జ్ యనుమల మదన్ మోహన్ తెలిపారు. రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచనల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు విని అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మంత్రి వారి సోదరుడితో మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకటరామరాజు, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల దన, సర్పంచ్ లక్ష్మీనారాయణ,మల్లి, గన్మెన్ రాజు ,దండే శ్రీను, సయ్యద్ మసూద్, డీలర్ అన్వర్, బాబు, సయ్యద్ రిజ్వాన్, రామకృష్ణ, అమ్మద్ అలీ, మోడల్ స్కూల్ చైర్మన్ ఏ టు జెడ్ విశ్వం, కావలి ఆంజనేయులు, రాష్ట్ర ముదిరాజ్ సాధికారిక కమిటీ సభ్యుడు మండ్ల రామాంజనేయులు, తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పకీరయ్య, కత్తి వేణు, గురుస్వామి, సోడి వెంకటేశ్వర యాదవ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అదుపు తప్పి ఆటో బోల్తా

విశాలాంధ్ర-గాలివీడు : బలిజపల్లి వద్ద ఆటో అదుపు తప్పి బోల్తాపడింది.అయితే అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.స్థానికుల కథనం మేరకు శనివారం ఉదయం పది గంటల ప్రాంతంలో గాలివీడు నుండి నడింపల్లి వైపు వెళుతున్న ఆటో జగనన్న కాలనీ వద్దకు రాగానే అదుపుతప్పి బ్రిడ్జ్ మీద నుండి క్రిందకు పడిపోయింది.అయితే అప్రమత్తమైన డ్రైవర్ చాకచక్యంగా దూకేయడంతో ప్రాణాపాయం తప్పింది. ఆటోలో ఉన్న పాల క్యాన్లు,ఎరువు బ్యాగులు కాలువలో పడ్డాయి.అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

భక్తులను ఆకట్టుకున్న ఆధ్యాత్మిక ప్రవచనాలు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు : భగవాన్ వెంకయ్యస్వామి 24 ఆరాధన మహోత్సవాల సందర్భంగా శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన వెంకటరెడ్డిపల్లి బ్రహ్మంగారి ఆశ్రమం శంకరానంద స్వామి ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆరాధన మహోత్సవాలు ప్రారంభమైన రెండవ రోజు చిత్తూరు జిల్లా మదనపల్లి వాస్తవ్యులు ఎస్ వెంకటాచలపతి, హేమలత అద్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, స్వామికి పూల అలంకరణ నిర్వహించారు. మధ్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారని వెంకయ్య స్వామి ఆలయ కమిటీ ఛైర్మెన్ గౌనూతల ప్రభాకర్, ఉపాధ్యక్షులు గల్లా రమణ, కోశాధికారి కారుమంచి చంద్రయ్య తెలిపారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన బద్వేల్ ఆర్డీఓ

విశాలాంధ్ర -బద్వేలు : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి నెలలో మూడవ శనివారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రతి మండల కేంద్రంలోనూ ప్రతి పంచాయతీలోనూ ప్రతి ఊరిలోనూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఎంతో ప్రతిష్టాత్మకంగా కుటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ పిలుపునిచ్చారు. కాలువల శుభ్రత, గుంతల మరమ్మత్తు ప్రజా ప్రదేశాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అనే థీమ్తో శనివారం బద్వేల్ మునిసిపాలిటీలో కోటవీధిలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నుండి నాలుగు రోడ్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్ర మోహన్ ఆధ్వర్యంలో బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహిం చారు.. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప, బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య, ఎస్సైలు సత్యనారాయణ జయరాం రెడ్డి జగదీశ్వర్ రెడ్డి శ్రీకాంత్ రెవిన్యూ అధికారులు, ఆర్అండ్ బి అధికారులు,మెడికల్ హెల్త్,ఇరిగేషన్, ఐసిడిఎస్ ఎలక్ట్రిసిటీ అధికారులు,తదితర అన్నీ డిపార్ట్మెంట్ల ఉద్యోగులు, మెప్మా సిబ్బంది మొదలగు డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ రద్దు చేయాల్సిందే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యత పై దేశవ్యాప్త చరిత్రలోనే మోడీ, బీజేపీ చేసినఅతి పెద్ద రాజకీయ కుట్ర అని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ పేర్కొన్నారు. కడపలో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశా రన్నారు.ప్రధాని మోడీనిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలు గురికే బెనిఫిట్ జరుగుతోందని ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాల కు ఎలా పంచుతారని మోడీ ని ప్రశ్నించారు? అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, చంద్రబాబు మాల సామాజిక వర్గం పై పగతీర్చుకుంటే, మాల ల హెూల్సేల్ మేనమామ మాలలకు అన్యాయం జరుగుతున్నా ముద్దు లతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదు, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందన్నారు. ఈ కార్యక్రమంలో కోడి కూతలు శరత్, కూసి కొండబాబు, నెల్లి సూరిబాబు, నూకరాజు, కనికెళ్ళ నాని తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి :అర్బన్ సిఐ లింగప్ప

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లో రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా జరగబోవు వినాయక ప్రతిమలు నిమజ్జనాలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో బద్వేల్ మున్సిపాలిటీ గ్రామాల పరిధిలోని ప్రజలందరూ జరుపుకోవాలని ఉద్దేశంతో బద్వేల్ అర్బన్ ఇన్స్పెక్టర్ లింగప్ప బద్వేల్ టౌన్ లో ఉన్నటువంటి పీస్ కమిటీ సభ్యులతో బద్వేల్ పోలీస్ స్టేషన్లో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పీస్ కమిటీ లోని సభ్యులు కూడా పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారి వారి సలహాలను తెలిపినారు. అదేవిధంగా సిఐ గారు మరియు బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సత్యనారాయణ ప్లీజ్ కమిటీ సభ్యులతో చర్చించి అందరి సహకారంతో వినాయక పండుగ ఉత్సవాలను కనుల పండుగ గా శాంతియుతంగా మతసామరస్యంతో ముందు జాగ్రత్తలు తీసుకొని జరుపుకోవాల్సిందిగా బద్వేల్ పట్టణ ప్రజలను కోరారు. అలాకాకుండా అనుమతులు లేకుండా వినాయక ప్రతిమలను ప్రతిష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాబట్టి ప్రజలందరూ పోలీసులకు సహకరించి పండుగను ఎలాంటి అవాంతరాలు లేకుండా సహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.

గాలివీడు విద్యార్థికి డీఎస్సీలో 47వ ర్యాంక్

విశాలాంధ్ర- గాలివీడు:డిఎస్సీ 2025 ఫలితాల్లో గాలివీడు విద్యార్థి పొడిదాసరి సురేష్ కుమార్ ఎస్జీటీ విభాగంలో 83.65 మార్కులతో 47 ర్యాంక్ సాధించాడు. పట్టణంలోని సలాదివాండ్లపల్లిలో ఉండే పొడిదాసరి గంగులు,అమ్ములు దంపతుల కుమారుడు సురేష్ కుమార్ కష్టపడి చదివి రెండవ ప్రయత్నంలో అత్యుత్తమ ర్యాంకు సాధించి టీచర్ పోస్ట్ ను కైవశం చేసుకున్నాడు.పదవతరగతి వరకు స్థానికంగా ఉన్న ఓ ప్రవేటు పాఠశాలలో చదివిన సురేష్ ఇంటర్,టీటీసీ రాయచోటిలోని ప్రభుత్వ కళాశాలల్లో పూర్తి చేశాడు.తండ్రి తిరిగిరాని లోకాలకు పోయినా, తల్లి గల్ఫ్ దేశాలకు వెళ్లి కష్టపడి తనను చదివించిందని గుర్తు చేసుకున్నాడు.తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే ఘన విజయాన్ని సాధించానని పేర్కొన్నాడు.

బల్లలు ధ్వంసం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ కూర్చునేందుకు వీలుగా పూర్వపు విద్యార్థులు ఏర్పాటు చేసిన బెంచీలను కొంతమంది అల్లరి మూకలు, తాగుబోతులు ధ్వంసం చేశారు. సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బల్లలను వాటిలోని ఇనుప కడ్డీల కోసం పగులగొట్టడం దారుణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయ రెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, చాంద్ భాషా పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పనులు ఎవ్వరు కూడా చేయరాదని వారు సూచించారు.

యూరియాను బ్లాక్ మార్కెట్ తరలించి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : విజిలెన్స్

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : వ్యవసాయ రైతులు ఉపయోగించే యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి కొరత సృష్టిస్తే సంబంధిత ఎరువుల దుకాణాల లైసెన్స్ రద్దు చేసి, షాపులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు ఎడిఎ ఎస్ మణి, ఎఫ్ఆర్ఓ జె మురళీకృష్ణ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధ్వర్యంలో శనివారం నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి, కోడూరు, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేల్ 5 మండలాలో ఎరువుల దుకాణాలను, గోదాములను, హోల్ సేల్ డీలర్ల షాపుల్లో, రిటైల్ షాపుల్లో విజిలెన్స్ బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సేల్స్ ను, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా, డిఏపి, కాంప్లెక్స్, పోటాష్, ఎస్ఎస్ పి తదితర ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియాను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే వినియోగించాలన్నారు.యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు, రబీ సీజన్ లో వ్యవసాయానికి అవసరమైనంత యూరియా రైతు భరోసా కేంద్రాలలో ఉందన్నారు. ఎరువుల సరఫరా విషయంలో నిత్యం ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో రెవిన్యూ రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మానస, ఎఒ వి.సందీప్, విఆర్ఓ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు దుకాణాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -నందలూరు : జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖలు సం యుక్తంగా మండలంలో నడుపుతున్నటు వంటి ఎరువులు, పురుగుమందుల దుకాణాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని డిప్యూటీ తహసిల్దార్ మోహన్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరి యాను నిర్దేశిత ధరల్లోనే అమ్మాలని డీలర్లకు సూచించినట్లు తెలిపారు. ఎరువుల అమ్మకంలో డీలర్లకు తగు సూచనలు అంద జేయడం జరిగిందని అన్నారు. కార్యక్ర మంలో రెవిన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-కడప : కడపలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్మించబడిన మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి , అలాగే ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్ప గారి మాధవి పాల్గొని ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ప్రారంభం కావడం వల్ల ప్రజలకు మరింత నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కడప జిల్లాలో వైద్యరంగాన్ని మరింత అభివృద్ధి చేసి, సాధారణ ప్రజలకు సులభంగా వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు జమున,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు,రిమ్స్ అడ్మినిస్ట్రేటర్ మరియు డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి హాస్పిటల్ సిఎస్ ఆర్ఎంవోలు డాక్టర్ వై శ్రీనివాసులు, డాక్టర్ రాజేశ్వరి, సూపర్ స్పెషాలిటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, డిప్యూటీ సిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ సునీత,జిజిహెచ్ వైద్యులు డాక్టర్ యాదవేంద్ర రెడ్డి,డాక్టర్ లక్ష్మీ సుశీల,డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ వినయ్,డాక్టర్ విజయ నర్సింహారెడ్డి,డాక్టర్ గురవయ్య,సూపర్ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ రాజారెడ్డి,డాక్టర్ ప్రసాద్,డాక్టర్ శ్రీధర్ బాబు, పరిపాలన విభాగం అధికారులు డిడి శేఖర్ ,గ్రేడ్-1 నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీకాంత, ఏఓ విజయ భాస్కర్,ఆఫీస్ సూపరింటెండెంట్ సునీత, సినీ అసిస్టెంట్లు,మెడికల్ కళాశాల,జిజిహెచ్ మరియు సూపర్ స్పెషలిటి సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలి : ఎస్టీఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉపాధ్యాయ బదిలీలలో ఇటీవల బదిలీ అయ్యి రిలీవర్ లేక పాత స్థానాల్లోనే పనిచేస్తున్న ఉపాధ్యాయులను రిలీవ్ చేసి బదిలీ అయిన కొత్త స్థానాలలో చేరే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్టీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆవుల శ్రీనివాసులు, బి చంద్రశేఖర్ అన్నారు. శనివారం కడప జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యదర్శుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం మెగా డీఎస్సీ నియామకాలు సంబంధించిన మెరిట్ లిస్ట్ ప్రకటించి ఉపాధ్యాయ నియామక ప్రక్రియ చేపట్టింది. కావున 2025 ఉపాధ్యాయ బదిలీల్లో బదిలీ కాబడినప్పటికీ రిలీవర్ లేక పాత స్థానాల్లోనే కొంతమంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. కాబట్టి డీఎస్సీ 2025 ద్వారా నియమించబడే ఉపాధ్యాయులను బదిలీ అయ్యి రిలీవర్ లేక పాత స్థానాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ స్థానాల్లో నియమించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తుపాకుల మురళి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నంద్యాల రాజగోపాల్ రెడ్డి, జిల్లా గౌరవ సలహాదారులు క్రిస్టఫర్ జాన్, జిల్లా కార్యదర్శి ఆలమూరు ప్రసాద్, బాలకృష్ణ, వెంకటేష్, అబ్దుల్ సలాం, సలపాది శ్రీనివాసులు, నాగేంద్ర, సాగర్ రవిశంకర్ శ్రీరాములుతదితరులు పాల్గొన్నారు.

క్లోరినేషన్ తప్పనిసరి :ఎస్ఈ రామమోహన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలక పరిధిలో నీటి సరఫరా వ్యవస్థ పై మున్సిపల్ ఎస్ఇ రామ మోహన్ ఆరా తీశారు. శనివారం ఆయన నేతృత్వంలో పురపాలిక కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఎస్ ఈ రామమోహన్ పుర కమిషనర్ శేషఫణితో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఇ ఇంజనీరింగ్ విభాగం యంత్రాంగంతో సమావేశం నిర్వహించారు. మంచినీటి సరఫరా విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నీరుకలుషితం కాకుండా చూడాలని ఎస్ఇ సూచించారు. ట్యాంకులను నిబంధనలమేరకు శుభ్రం చేయడం, క్లోరినేషన్ వంటి పనులను అశ్రద్ధ చేయరాదన్నారు. ఆయా పనులకు సంబంధించి పూర్తిస్థాయిలో వివరాలు ఉండాలని ఎస్ఈ సూచించారు. అనంతరం రామ మోహన్, కడప రోడ్డులోని తాత్కాలిక డంపింగ్ యార్డును పరిశీలించారు. ఇప్పటివరకు రెండు వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను కడపకు తరలించినట్లు కమిషనర్ శేషఫణి ఎస్ఈ రామ మోహన్ దృష్టికి తెచ్చారు. మరో 60 శాతం మేరవ్యర్థాలు ఉన్నాయని కమిషనర్ ఎస్ఇకి వివరించారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా చర్యలు తీసుకుంటామని ఎస్ఇ హామీ ఇచ్చారు. గండికోట పైపులైన్ పనులకు టెండర్లు.. గండి కోట జలాశయం నుండి ఎర్రగుంట్ల పొరపాలికకు నీటి సరఫరా వ్యవస్థకు సంబంధించిన రూ. 137 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలవడం జరిగిందని ఎస్ఇ రామమోహన్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభమవుతాయని ఆయన వివరించారు.

హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అన్నమయ్య జిల్లా డిఐఎసి ఏటిఓ డాక్టర్. రమేష్ బాబు సూచనల మేరకు శనివారం లక్కిరెడ్డిపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్, జూనియర్ కాలేజ్ నందు శనివారం పిసియస్‌యన్‌పియు ఎన్జీవో భాగంగా హెచ్ఐవి/ ఎయిడ్స్ టిబి, మాదకద్రవ్యాలు గురించి ప్రిన్సిపాల్ యన్.ప్రవీణ ఆధ్వర్యంలో సుమారు 400 మంది విధ్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవి, ఎయిడ్స్‌పై సమాచారాన్ని అందించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నాకో నేతృత్వంలో ఎనిమిది వారాలపాటు (రెండు నెలలు) "మీకు తెలుసా" రాష్ట్రస్థాయి క్యాంపెయిన్ అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా టి. స్వాతి పిసియస్ యస్ ప్రాజెక్ట్ మేనేజర్ మాట్లాడుతూ హెచ్ఐవి పై రూపొందించబడిన ఎనిమిది వారాలపాటు 8 రకాల అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ఐవి బాధితుల పట్ల ఉన్న చిన్న చూపు, వివక్షతను హెచ్ఐవి ఎయిడ్స్ ఆక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 మొదలైన వాటిపై అవగాహన కల్పించడం ద్వారా వారి వివక్షను తగ్గించి వారి జీవిత కాలాన్ని పొడిగించవచ్చు అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ యన్. ప్రవీణ మాట్లాడుతూ మరోసారి హెచ్ఐవి, టీబీ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కె.ఉషారాణి, జయసుధ, చంద్రమ్మ, మహీరా, పీఈటి అంజలి, టిసిఎస్ఎన్ సిబ్బంది ఏఎన్ఎం యూ. ప్రవీణ, ఓఆర్డబ్ల్యు బి.విజయలక్ష్మి, పిఈ సంపూర్ణ పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి

కుడా అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సిటి. కృష్ణ సింగ్

విశాలాంధ్ర -నందలూరు: మండలంలోని వివిధ ప్రాంతాల్లో వేసిన అనధికార లేఅవుట్లు, ప్లాట్లు, స్థలాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన 134 జీవో ప్రకారం ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కడప పట్టణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సిటి. కృష్ణ సింగ్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, అనధికార లే అవుట్ల యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ 30వ తేదీ లోపు అనధికార వెంచర్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరిగిన స్థల యజమానులు మాత్రమే అర్హులుగా ఉంటారన్నారు. 90 రోజుల్లోపు లైసెన్స్ కలిగిన ప్లానర్స్ లేదా వ్యక్తిగతంగా ఆన్లైన్లో దరఖాస్తు నమోదుకు గడువు ఉందన్నారు. అనంతరం అనధికార లేఔట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ ఇందు, ప్లానింగ్ సెక్రెటరీ మునయ్య, పంచాయితీ సెక్రెటరీలు శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-అట్లూరు: మండల కేంద్రమైన అట్లూరు పోలీస్ స్టేషన్ లో అక్కడికి వచ్చిన 12 గ్రామ పంచాయతీల లోని గ్రామ పెద్దలతో శనివారం ఎస్సై రామకృష్ణ ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గ్రామ పెద్దలతో వినాయక విగ్రహ కమిటీ సభ్యు లతో అట్లూరు పోలీస్ స్టేషన్ వద్ద వారికి కౌన్సిలింగ్ ఇస్తూ ఆయన వారితో మాట్లాడుతూ వినాయకుని విగ్రహ ప్రతిష్టకు అన్ని నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. అలాగే నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు.

అన్ని దానాల కల్లా అన్నదానం గొప్పది

విశాలాంధ్ర-రామాపురం : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి (మం) వల్లూరువాండ్ల పల్లి చెందిన వల్లూరు రిషిక రెడ్డి రెండవ పుట్టిన రోజు సందర్భంగా తండ్రి వల్లూరు సంజీవ రెడ్డి,తల్లి శ్రావణి దంపతుల ఆర్థిక సహాయంతో రామాపురం మండలం బండపల్లి పంచాయతీ ప్రేమాలయం వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాతలు వల్లూరు సంజీవరెడ్డి,శ్రావణి దంపతులు మాట్లాడుతు మా కుమార్తె వల్లూరు రిషిక రెడ్డి రెండవ పుట్టిన రోజు సందర్భముగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, కోశాధికారి కె.మనోహర్ రాజు, లయన్ శ్రీనివాసులు రెడ్డి లయన్ శ్రీనివాసులు, వృద్ధాశ్రమం సిబ్బంది, దాత కుటుంబ సభ్యులు జయచంద్ర, మధుసూదన్ రెడ్డి ,లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు

విశాలాంధ్ర-కొండాపురం: స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ప్రజల్లో అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు మండల అభివృద్ధి అధికారి నాగప్రసాద్ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు, సహాయక సంఘాల సభ్యులతో కొండాపురం పట్టణం నందు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని కోరారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛత దినోత్సవం సందర్భంగా చేయి చేయి కలుపుదాం స్వచ్ఛ కొండాపురం దిశగా ప్రగతి సాధిద్దాం అనే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఓబులేసు, రామయ్య, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమైక్య పనితీరు మెరుగుపడాలి:ఏపిఎం

విశాలాంధ్ర - వీరబల్లి : గ్రామ సమాఖ్యల పనితీరు మెరుగుపడాలని వెలుగు ఏపీయం ఖాదర్ వలీ కోరారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాఖ్యలో ఉండే స్వయం సహాయక సంఘాలన్నీ ఏ గ్రేడ్ లో ఉండేలా చూడాలన్నారు. ప్రతి మాసం జరిగే సమాఖ్యల లావాదేవీలన్నీ పారదర్శకంగా ఉండాలన్నారు. సంఘాలకు అన్ని రకాల రుణాలు బయోమెట్రిక్ విధానంలోనే వస్తాయన్నార ప్రతి సభ్యురాలు తీసుకున్న రుణాలతో జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, కార్యదర్శి రాధిక, కోశాధికారి సుధారాణి,సీసీలు కృష్ణయ్య, నాగేంద్ర, సుధాకర్, గంగాధర్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వినాయక చవితిని సంతోషంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం: ఈ నెల 27న జరుగుతున్న వినాయక చవితి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి రామపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి లు తెలిపారు. శనివార రామాపురం పోలీస్ స్టేషన్ నందు వినాయకమయ్య కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి హాజరై మాట్లాడుతూ ఈనెల 27న జరగబో తున్న వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్స్ లు పండుగను ఎలా జరుపుకోవాలో నియమ నిబంధనలు పై తెలియజేశారు. ఈ సమావేశంలో వినాయక చవితి కమిటీ మెంబర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలి:డిఎస్పీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని వినాయక విగ్రహాలు ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని డీఎస్పీ పుతి భావన పేర్కొన్నారు. స్థానిక త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో ప్రొద్దుటూరు పరిధిలోని 1టౌన్, 2టౌన్, 3టౌన్ పరిధిలోని వినాయక విగ్రహాల కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ పుతి భావన మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు కోసం తప్పనిసరిగా పోలీస్ శాఖ, మున్సిపాల్టీ, విద్యుత్ శాఖ మరియు అగ్నిమాపక శాఖ వారి అనుమతులు తీసుకోవాలన్నారు. విద్యుత్ తీగలు తగలకుండా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని, విగ్రహాల వద్ద డీజే సౌండ్ వినియోగించరాదని పేర్కొన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద ఎలాంటి ఆయుధాలు ఉంచారాదని, మత్తు పదార్థాలు సేవించడం, చట్ట వ్యతిరేక చర్యలు అనుమతించ బడవు అన్నారు. ప్రతి మండపం వద్ద త్రాగునీటిని ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం 3 లేదా 5రోజులకు పూర్తి చేయాలన్నారు. నిమజ్జనం రోజు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలు, మహిళలను నిమజ్జనానికి తీసుకువెళ్ల రాదని అన్నారు. పండుగను అందరూ సోదర భావంతో కలిసి మెలిసి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ లు వేణు గోపాల్, రామకృష్ణ రెడ్డి, సదా శివయ్య, బాల మద్దిలేటి, రాజ గోపాల్ పాల్గొన్నారు.

చమర్తిని సన్మానించి మైనార్టీ నాయకులు

మైనారిటీలకు అండగా ఉంటానని హామీ

విశాలాంధ్ర -రాజంపేట : రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజును రాజంపేట మైనార్టీ నాయకులు శనివారం సాయంత్రం టిడిపి ఆఫీసులో ఘనంగా సన్మానించారు. ఆయన చేత కేక్ కట్ చేయించి చమర్తి ఆధ్వర్యంలో టిడిపి విజయానికి పనిచేస్తామని, మైనార్టీల కు చమర్తి అండగా ఉంటారని తాము విశ్వసిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ మైనార్టీలకు అత్యంత గౌరవంతో పాటు వారి సమస్యలు తీర్చేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం కూడా మైనార్టీలకు అన్ని విషయాలలోనూ అండగా ఉందని, భవిష్యత్తులో కూడా మైనార్టీలకు ప్రభుత్వంతో పాటు తాను కూడా అండగా ఉంటానని, అందరం కలిసి రాజంపేట అభివృద్ధి చేసుకుందామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ బదర్ మసీదు పెద్దలు, పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష, ఆల్ బ్రదర్ మసీద్ ముత్తవల్లి, షేక్ ఐనాతుల్ల, నజీర్ భాష, అన్వర్ భాష, కమల్ భాష, మసీద్ గురు మౌలా, మహమ్మద్ షరీఫ్, షేక్ ఫయాజ్, చాంద్ బాషా, జానీ భాష, మౌలానా, మక్బుల్ భాష, మస్తాన్ సాబ్, చిన్న మస్తాన్, మౌలా, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మేధా డిఫెన్స్ అకాడమీలో

ఎస్టీయు జిల్లా కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర - మైదుకూరు : మేధా డిఫెన్స్ అకాడమీలో ఎస్ టి యు జిల్లా కార్యవర్గ సమావేశం జరుగుతుంది అని ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ కూశెట్టి పాలకొండయ్య ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక మైదుకూరు ఎంఆర్సి ఆవరణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ 31వ తేదీ జరిగే ఎస్టియు ద్వితీయ కార్యవర్గ సమావేశములో మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ .సాయి శ్రీనివాస్,మల్లు రఘునాథ రెడ్డి పాల్గొంటారని సమావేశాన్ని విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను విడనాడాలని, డీఎస్సీ 2025 నియామకాల్లో పారదర్శకత పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యాపారాల వెంకటసుబ్బయ్య జిల్లా అసోసియేట్ అద్యక్షులు జి మల్లేశ్వర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బి కే సురేష్ మైదుకూరు రీజినల్ కన్వీనర్ వెంకటేశ్వరరాజు, మైదుకూరు ఎస్టియు మండల అధ్యక్షులు రమణయ్య,కార్యదర్శి చెన్న కేశవ ప్రసాద్, సీనియర్ నాయకులు గంగారపు చంద్ర శేఖర్ ,యు. రవీంద్ర రెడ్డి,మూడే సురేంద్రనాయక్,నాగరాజు కుమార్, కిరణ్ కుమార్,నారాయణ ప్రసాద్ ,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కడప : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ ఓ.శ్రీనివాస రావు, విజిలెన్స్ డి.సి.టిఓ. గీతా వాణి,పోలీసు శాఖనుండి కడప సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వ్యవసాయ శాఖ కడప సహాయ వ్యవసాయ సంచాలకులు యస్.వి. సురేష్ కుమార్ రెడ్డి, కడప మండలంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసినారు. ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని దుకాణదారులకు ఆదేశించడం జరిగింది. యూరియా ఇప్పటివరకు ఎటువంటి కొరత రాలేదని సహాయ వ్యవసాయ సంచాలకులు యస్ .వీ .సురేష్ కుమార్ రెడ్డి తెలియజేశారు. అలాగే అధిక ధరలకు విక్రయించినట్లు రుజువైతే వారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు.. రైతులు రసాయనక ఎరువులను అవసరం మేరకు మాత్రమే వినియోగించాలని, తెలియజేశారు. అధికంగా యూరియా పంటలకు వేసినట్లయితే చీడపీడల ఉధృతి పెరుగుతుందని దీనివల్ల రైతులు దిగుబడి తగ్గి,నష్టపోతారని తెలియజేశారు. రైతులకు నానో యూరియా అందుబాటులో ఉందని నానో యూరియాను పంటలకు పై పాటుగా పురుగు మందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. కావున రైతులెవరు యూరియా కొరత ఉందని ఆందోళన చెందనవసరం లేదని రైతు సేవా కేంద్రాలలోనూ మరియు ప్రైవేటు డీలర్ల వద్ద అవసరం మేరకు పంపిణీ చేస్తారని తెలిపారు.

ఘనంగా ప్రకాశంపంతులు జయంతి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: స్వాతంత్ర్య సమరయోధులు ఆంధ్రప్రదేశ్ ప్రథమ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు శనివారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర క్రమశిక్షణ సలహా సభ్యులు బండాత్మకూరు సుధర్శన్ ఆద్వర్యంలో ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ 1872 ఆగష్టు 23 న నిరుపేద బ్రహ్మణ కుటుంబంలో జన్మించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండెం సుబ్రమణ్యంశర్మ, మాదా మణి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

పుల్లగూర గండి ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానాలు

విశాలాంధ్ర - వీరబల్లి : శ్రావణమాసం సందర్భంగా పుల్లగూర గండిలో ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా కొత్త లక్ష్మీ శేఖర్ రెడ్డి. వారి దంపతులు. కొత్త ఆదినారాయణ రెడ్డి. దంపతులు. వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ముందుగా గండి ఆంజనేయస్వామి కి ఉదయం నుండి పలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భక్తాదులు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రావణ మాస మరియు కార్తీక మాసాలలో పూజా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారని కావున దాతలు ఎవరైనా ఉంటే అన్నదాన కార్యక్రమానికి మరియు ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు తెలిపారు. ఈ ఆలయంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ ఆలయంలో పూజలు చేస్తే ఎంతో పుణ్యమని వారు తెలిపారు.

జగన్, భారతిపై టీటీడీ చైర్మన్ వ్యాఖ్యలు దారుణం

జిల్లా వైఎస్ఆర్సీపీ వైద్య విభాగం అధ్యక్షుడు నాగార్జున రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైఎస్ జగన్, భారతి పై టీటీడీ చైర్మన్ వ్యాఖ్యలు దారుణం అని వైఎస్ఆర్సిపి జిల్లా వైద్య విభాగ అధ్యక్షుడు నాగార్జున రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు శనివారం వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రతి సారి వైఎస్ జగన్ శ్రీవారికి పట్టు వస్త్రాలు అందించారు.. శ్రీవారి ప్రసాదాన్ని సైతం సేవించారు. కానీ ఇలా విమర్శలు చేయడం పదేపదే మాట్లాడడం సరికాదు అన్నారు. వైయస్ భారతి రెడ్డి మహిళ అని కూడా చూడకుండా అసభ్యకరమైన విమర్శలు దారుణం అన్నారు. కూటమి పాలనలో వైఎస్ జగన్ పై దుష్ప్రచారం తప్ప ఇంకోటి లేదన్నారు. కల్తీ నెయ్యి దగ్గర నుండి అనేక రకాల అసత్య ఆరోపణలు చేశారు. ఒక్కటి కూడా నిరూపణ చేయలేక పోయారన్నారు. ప్రెస్టేషన్ లో టీటీడీ చైర్మన్ ఇలా వ్యాఖ్యలు చేస్తే ఉంటారన్నారు. అసత్య ప్రచారాలు ఆరోపణలు చేస్తే దేవుడు కూడా సహించడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్ షఫీ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ ను సందర్శించిన నంద్యాల కొండారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక టీబీ కాంప్లెక్స్ పక్కన ఉన్న అన్న క్యాంటీన్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సందర్శించి రికార్డులను పరిశీలించారు. సౌకర్యాలు ఎలా ఉన్నాయి, భోజనం బాగా పెడుతున్నారా లేదా ఆహార నాణ్యతలో లోపం ఏమన్నా ఉందా అని అడిగి తెలియసుకున్నారు. అక్కడ భోజనం చేసే పేదలతో మాట్లాడుతూ ఆహార నాణ్యతలో లోపాలు ఉన్నా, ఇక్కడ భోజనం చేసే పేద వారికి మంచి నీరు అందుబాటులో లేకున్నా, సౌకర్యాలు సరిగా లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులకు, అన్న క్యాంటీన్ సిబ్బందిని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే మొదట కేవలం 5 రూపాయలకే పేదలకు కడుపు నింపే అన్న క్యాంటీన్ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అక్కడ భోజనం చేసే పేదలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కొండయ్య, 5 వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర వికలాంగుల మాజీ డైరెక్టర్ సిద్దయ్య, నాయకులు నంద్యాల హరినాథ్ రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, బూతురు వెంకట్రామి రెడ్డి, మున్సిపల్ అధికారులు, అన్న క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-కొండాపురం: వినాయక చవితి పండగను పురస్కరించుకొని కొండాపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణం నందు ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నందు తహసీల్దార్ గురప్ప, ఎంపీడీఓ నాగ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పండుగను గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, విగ్రహాల ఏర్పాటులో కానీ, నిమజ్జనం సందర్భంగా గ్రామాల్లో ఊరేగింపు సందర్భంగా ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా పండుగను సంతోషంగా మాదిరిగా ఆనందంగా చేసుకోవాలని ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం కానీ, ఉద్దేశ పూర్వకంగా శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాయంత్రం 6 గంటల లోపే నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేసేలా నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వినాయక మండపాల వద్ద అశ్లీల నృత్యాల వంటి కార్యక్రమాలు చేపట్టరాదని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు

జగన్ ప్రభుత్వం నిలిపివేసిన బిల్లులను

మంజూరు చేసిన సిఎం, డిప్యూటీ సిఎం : ఎమ్మెల్యే అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జగన్ ఆరాచక ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన బిల్లులు మంజూరు చేయకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడి కాంట్రాక్టర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఓబులవారిపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ మల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ముందు వైయస్సార్ కాంగ్రెస్ ఆరాచక ప్రభుత్వం రాక మునుపు కాంట్రాక్టర్లు చేసిన వివిధ అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరు చేయకుండా జగన్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడి కాంట్రాక్టర్లను మానసికంగా ఆర్థికంగా దెబ్బ తీశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కూడా కాంట్రాక్టర్లు చేసిన బిల్లులు మంజూరు కోసం పోరాడారన్నారు. కోర్టుల వరకు వెళ్లి హక్కుల సాధన కోసం నిలబడ్డారని కొనియాడారు. కాంట్రాక్టర్ల ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్పందించి కోట్లాది రూపాయల బిల్లులు మంజూరు చేసి ఆదుకున్నారన్నారు. కాంట్రాక్టర్లు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సమావేశంలో పంచాయితీ రాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, ఎఇ ఆంజనేయప్రసాద్, ఎపిఐ మృత్యుంజయరావు, ఆర్ డబ్ల్యుఎస్ ఎఇ వైవి సుబ్రమణ్యం, స్థానిక కూటమి నాయకులు పొన్నాటి వాసుదేవరెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి బత్తిన వేణుగోపాల్ రెడ్డి రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానానికి సాటి మరొకటి లేదు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక విజయనగరం వీధిలోని ఓంశాంతి భవనంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, నాయకులు గురివి రెడ్డి, జీవన్ జ్యోతి విద్యాసంస్థల అధినేత వై. రామిరెడ్డి, బికె శాంతలు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు బికె శాంత మాట్లాడుతూ విశ్వ మానవాళి కళ్యాణం కోసం విశేషమైన కృషిగావించిన ఎందరో మహనీయులలో ఒకరైన తపోమూర్తి దాది ప్రకాశ్ మణి(సంస్థ ప్రథమ అధ్యక్షురాలు) పుణ్య స్మృతి దినంను విశ్వబంధుత్వ దినంగా ప్రతియేటా జరుపుకుంటున్నట్లుగా, నేటి విశ్వబంధుత్వ దినోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వంతో, ఐఆర్సి ఎస్ తో సంయుక్తంగా దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాలలో అతిపెద్ద రక్తదాన శిబిరా కార్యక్రమాలు జరుపుతున్నాయని తెలిపారు. గురువిరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో ఏకకాలంలో ఇటువంటి సామాజిక సేవలను చేస్తున్న బ్రహ్మకుమారిస్ వారిని అభినందించారు. రక్తదానం మహాపుణ్యం అని రక్త దానానికి సాటి మరొకటి లేదని, ప్రతి మనిషి రక్తంలో శక్తి ఉందని, అది ఎదుటివారి ప్రాణాలను రక్షించి ఆశాజ్యోతి ని వెలిగిస్తుందని, అపరిచితులను ఒక్కటిగా మన వారిగా చేస్తుందని తెలిపారు. రక్తదానంతో జీవించటానికి మరొక అవకాశం కల్పించే కారణభూతులైన రక్తదాతలకు హృదయాభి వందనలు తెలుపుతూ ప్రశంశా పత్రాలను అందించారు. సురక్ష స్వచ్ఛంద బ్లడ్ బ్యాంక్ వారు సిబ్బందితో 81మంది దాతల నుండి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ సీనియర్ ఆడిటర్ మల్లికార్జున రెడ్డి, చార్టెడ్ అకౌంటెంట్ కిరణ్, జగదీష్, ఇరిగేషన్ అధికారులు శివకుమార్, సుబ్బారావు, న్యాయవా దులు, వైద్యవిద్యార్థినిలు, వేద వ్యాస, వెంకటేశ్వర రాణి తిరుమల దేవి కళాశాల విద్యార్థులు రక్తాన్ని ఇచ్చారు.

ప్రజల ఇబ్బందులకు స్పందించిన గ్రామ సర్పంచ్

విశాలాంధ్ర-వాల్మీకిపురం: : మండలంలోని తాటిగుంటపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామమైన జోగినాయుని పల్లెలో ఇటీవల వర్షాలకు రోడ్డు పాడైపోయి ముళ్ల పొదలు పెరిగి పోయి నడిచేందుకు రోడ్డు అస్తవ్యస్తంగా తయారు కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఇందుకు స్పందించిన గ్రామ సర్పంచి నాగేశ్వర్ నాయుడు, పంచాయతీ సెక్రటరీ రెడ్డిశేఖర్రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో జేసీబీ, కూలీల సహాయంతో రోడ్లలోని గుంతలను పూడ్చి, రోడ్డుపై పెరిగి పోయి పిచ్చి మొక్కలను తొలగించి రోడ్డును చదును చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు ప్రజా సమస్యలపై స్పందించిన సర్పంచి, సెక్రటరీకి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు రవిశ్వర, రెడ్డెప్ప, చలపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబర్ చట్టం పై అవగాహన ముఖ్యం

విశాలాంధ్ర- మదనపల్లె : న్యాయవాదులు సైబర్ చట్టం, ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏపీ హైకోర్టు ఫార్మర్ జడ్జి జస్టిస్ డాక్టర్ వి.రాధాకృష్ణ కృపాసాగర్ తెలిపారు. శనివారం మదనపల్లె బార్ అసోసియేషన్ కార్యాలయంలో సైబర్ చట్టం, ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ పై వర్క్ షాప్ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ డాక్టర్ వి.రాధాకృష్ణ కృపాసాగర్ మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రస్తుతం పెచ్చుమీరిన సైబర్ నేరాలను నిరూపించే క్రమంలో సైబర్ చట్టం, ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకు తగ్గ పలు సెక్షన్ల ను పూర్తి అవగతం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. వాటి అవగాహన అవసరమైన కొన్ని ప్రాముఖ్యమైన అంశాలను వివరించారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు జస్టిస్ డాక్టర్ రాధాకృష్ణ కృపాసాగర్ ను పూలమాల, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మనోహర్, జాయింట్ సెక్రటరీ సోమశేఖర్, రెండవ అదనపు జిల్లా జడ్జి సూర్యనారాయణ మూర్తి, న్యాయమూర్తులు శ్రీలత, సుభాన్, శిరీష, కీర్తన, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

యువత వైద్య పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర-వాల్మీకిపురం:: సమాజంలో యువత నిర్భయంగా వైద్య పరీక్షలు చేయించు కోవాలని తద్వారా ఏవైనా సమస్యలుంటే సకాలంలో వైద్యం చేసుకుని ఆరోగ్యంగా జీవించవచ్చునని ఐసీటీసీ కౌన్సిలర్ లోకేష్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ పీవీసీ ఉన్నత పాఠశాల ఆవరణలో టీబీ, హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్, టీబీ తదితర వ్యాధుల వ్యాప్తి, నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. యువత నిర్భయంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇంట్లో పెద్దలకు సైతం తరుచూ జ్వరాలు, దగ్గు వంటి లక్షణాలు ఉంటే వైద్యపరీక్షలు చేయించుకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పసుందర, పీఈటీ ఉషారాణి, ఎన్జీవో ప్రతినిధులు శివ, లత విద్యార్థులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డ్ ఇన్స్పెక్టర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర- మదనపల్లె: జిల్లా వకేఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ పై గుర్రంకొండ గ్రామం లో ఉన్న షంషీర్ వలి దర్గా ముతవల్లి కాలేశా మస్తాన్ శనివారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. దర్గా వద్ద చదివింపులు నిర్వహిస్తుంటే అక్కడికి చేరుకున్న వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ తనపై నాన్న రసభ చేశారని అనేక రకాల తిట్ల పురాణం చేశారని అంతేకాకుండా దర్గా ముతవాలిగా రెన్యువల్ ఎందుకు చేసుకోలేదని మండిపడ్డారని అందరి ముందర అసభ్యంగా ప్రవర్తించిన వక్ఫ బోర్డ్ ఇన్స్పెక్టర్ పై చట్టపరమైన చర్యలు చేపట్టి తనకు న్యాయం చేయాలని విన్నవించినట్లు ముత్తవల్లి కాలేశా మస్తాన్ తెలిపారు.

సురవరం మృతి ఉద్యమానికి తీరని లోటు : సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-బద్వేల్ : ప్రజా ఉద్యమ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి ఉద్యమానికి తీరని లోటు అని శనివారం స్థానిక బద్వేల్ వివిగుంట వద్ద ఏవి బర్ధన్ నగర్‌లో చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ 1942లో జన్మించిన సురవరం తన జీవితాంతం కార్మికవర్గం మరియు అణగారిన వర్గాల పోరాటాలకు అంకితం చేశారు, 2012 నుండి 2019 వరకు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. లోక్‌సభలో రెండుసార్లు నల్గొండకు ప్రాతినిధ్యం వహించారు. ప్రజల కోసం జీవితాంతం పోరాడిన ఆయన, సిపిఐ వామపక్ష ఉద్యమం పట్ల తన వినయం, స్పష్టత, అచంచల నిబద్ధతకు గుర్తుండిపోతారు అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం, కమ్యూనిస్టు పార్టీ ఉన్నతి కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవిత చరమాంకం వరకు ఆయన శ్రమించారు. 2012 నుండి 2019 వరకు సీపీఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్, కేసి బాదుల్లా పి బాలు కే మునయ్య ఇమ్మానియేల్ పివి రమణ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలకు బయలుదేరిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర -రాజంపేట : ఒంగోలు ప్రాంతంలో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలకు రాజంపేట నియోజకవర్గం నుండి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడం కోసం కార్యకర్తలు అన్నమయ్య జిల్లా పార్టీ కార్యదర్శి మహేష్ జండా ఊపి ఒంగోలు మహాసభకు వెళ్లే బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పి. మహేష్ మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రమే మా జన్మ హక్కు అని బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్రం కొరకు పోరాడి వేలాదిమంది కమ్యూనిస్టుల రక్తతర్పణంతో భారతదేశాని కీ సంపూర్ణ స్వాతంత్రం రావడంలో కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఒంగో లుకు వెళ్లిన వారిలో శివరామ కృష్ణదేవరా, జిల్లా సమితి సభ్యులు టి.కృష్ణ చైతన్య, గాలి చంద్ర, ఈ.సికిందర్, రాముడు, జయరాం తదితరులు బయలుదేరారు.

ముగిసిన శ్రావణమాసోత్సవాలు

విశాలాంధ్ర-వేంపల్లి: చక్రాయపేట మం డలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలోని గండిక్షేత్రంలో శనివారం శ్రావణమాసోత్స వాలు ఘనంగా ముగిశాయి. ఈ దఫా ఐదు వారాల పాటు ఇక్కడ వెలసిన శ్రీవీరాం జనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శ్రావణ చివరి శనివారం కావడంతో గండిక్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. స్వచ్ఛంద సంస్థలు, వివిధ పాఠశాలల విద్యార్థులు సేవలందించారు. శనివారం అమావాస్యతో శ్రావణమాసో త్సవాలు కూడా ముగిశాయని అర్చకులు ఈ సందర్భంగా తెలిపారు.

డీఎస్సీలో బి.చెర్లోపల్లె యువతి ప్రతిభ

విశాలాంధ్ర-సింహాద్రిపురం: శుక్రవారం విడుదలైన డీఎస్సీ పరీక్షా ఫలితాలలో సింహాద్రిపురం మండలం బి. చెర్లోపల్లికి చెందిన పసుపులేటి లక్ష్మీదేవి ప్రతిభ కనబరిచింది. లక్ష్మీదేవి గణితం స్కూల్ అసిస్టెంట్ విభాగంలో అనంతపురం జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు సాధించింది. ఈ డీఎస్సీ పరీక్షకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా 2వేల మందికిపైగా హాజరు కాగా.. జిల్లా స్థాయిలో మూడో ర్యాంక్ రావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర-సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు శనివారం 9, 8 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ కార్యక్రమం చేసినట్లు ఏఈఓ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దవటం మండల వ్యాప్తంగా 200 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేశామని సిద్దవటం లోని 96 మంది రైతులకు 220 బ్యాగుల యూరియా పంపిణీ చేశామని రైతులు యూరియా పై ఎలాంటి ఆందోళన పడవద్దు అని ప్రతి ఒక్కరికి యూరియా పంపిణీ చేస్తామన్నారు. ఇలాంటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర సూపర్ మార్కెట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని స్వామి నివాస గృహం వెళ్లే దారిలో ఎస్‌విబి సూపర్ మార్కెట్‌ను మైదు కూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా సూపర్ మార్కెట్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనం తరం సూపర్ మార్కెట్ అధినేత ఇటుకల ప్రసాద్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. మార్కెట్లో వస్తువులను కొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ దినదినం అభివృద్ధి చెందాలని సరసమైన ధరలు నాణ్యమైన వస్తువులతో సూపర్ మార్కెట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆశీస్సులతో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని తను పార్టీ కోసం పనిచేయాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా పార్టీ అభిమానిగా తను ఎంతో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను అని ఆయన కుటుంబ సభ్యులు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండా లని సూపర్ మార్కెట్ మరింత అభివృద్ధి చెందాలనే కోరుకుంటున్నామని ఆయనకు పార్టీ అండదండలు ఎప్పటికీ ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి శంకర్ బాలాజీ, టీడీపీమండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ యల్ల టూరి సాంబశివరెడ్డి, పూజా శివ యాదవ్, నరసింహులు గౌడ్, సుధాకర్ యాదవ్, లగా సాని గంగరాజు,టీడీపీ నాయకులు కార్య కర్తలు , తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మాండ నాయకునికి ఘనంగా గరుడసేవ

విశాలాంధ్ర-చెన్నూరు : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడుని శ్రావణమాస ఉత్స వాలలో ఆఖరి శ్రావణ శనివారం సంద ర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవమైనటువంటి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి(కొట్ల స్వామి) దేవస్థానంలోస్వామికి విశేష అలంకరణ సేవ, అమ్మవారికి కుంకు మార్చన శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి ఆకు పూజ మరియు విశేష పూజ, రాత్రి 7 గంటల నుండి స్వామి గరుడ వాహన సేవ ఘనంగా నిర్వహించారు. భక్తులందరూ దర్శించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

ఇదెక్కడి అన్యాయం అంటూ దివ్యాంగులు ఆవేదన..!

విశాలాంధ్ర-అట్లూరు : కడప జిల్లా వ్యాప్తంగాపింఛన్లు తొలగింపుపై దివ్యాం గులు ఆవేదన చెందుతున్నారు. రూ.200 నుంచి పింఛన్ అందుకుంటున్నామని. ఇప్పుడు రూ.6000 ఇచ్చినట్లే ఇచ్చి తొలగించడంపై గగ్గోలు పెడుతున్నారు. జీవనాధారాన్ని దూరం చెయ్యొద్దు అంటూ వేడుకుంటున్నారు. కడప జిల్లా వ్యాప్తంగా బద్వేల్ టీఏస్ వర్గంలో 775 పింఛన్లు, జమ్మలమడుగు నియోజకవర్గంలో 11 95 పింఛన్లు, కడప 649 పింఛన్లు, కమ లాపురం నియోజకవర్గంలో 956 పింఛన్లు, మైదుకూరు నియోజకవర్గంలో 1006 పింఛన్లు, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 481 పింఛన్లు, పులివెందుల నియోజక వర్గంలో 2120 పింఛన్లు, మొత్తం కడపజిల్లా వ్యాప్తంగా 7182 దివ్యాంగులకు పింఛన్లు తొలగిస్తున్నట్లు సచివాలయం సిబ్బంది నోటీసులు అందజేయడంపై విమర్శలు వెల్లువెతుతున్నాయి. ఏళ్ల తరబడి వచ్చే పింఛన్ తొలగిస్తున్నట్లు నోటీసులు ఇవ్వడం పట్ల లబ్ధిదారులతో పాటు వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.

బోల్తా కొట్టిన ఇన్నోవా కారు : ఇద్దరు మృతి..

ఆరుగురికి గాయాలు.. ఇరువురి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-మదనపల్లె : టమోటా మండి లో పనిచేసుకునే కూలీలు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు బోల్తా కొట్టడంతో ఇద్దరు మృత్యువాత పడ్డారు. అందులో ప్రయా ణిస్తున్న మరో ఆరు మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన శనివారం తెల్లవారుజామున బి.కొత్తకోట మండలంలో జరిగింది. పోలీ సులు తెలిపిన వివరాల మేరకు.. మదన పల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లి వద్ద ఉన్న టమోటా మార్కెట్ యార్డులోని ఎస్వీఎస్ కమిషన్ మండిలో పట్టణం శివార్లలోని బికెపల్లి కాలనీకి చెందిన శ్రీనివాసులు (49) అమ్మచెరువు మిట్టకు చెందిన సాయిప్రతాప్ (22), పట్టణంలోని దేవళం వీధికి చెందిన నిజాం (25), మహబూబ్ బాషా (27), పఠాన్ ఖాదర్ ఖాన్ (50), చోటు (30), మధు (30), సుహైల్(23) పనిచేసేవారు. ఈ క్రమంలో ములకల చెరువు లోని కేజీఎన్ టమోటా మండిలో టమోటాలు కొనుగోలు నిమిత్తం శు క్రవారం రాత్రి ఇన్నోవా కారులో వెళ్లారు. అక్కడ టమోటాలను కొనుగోలు చేసి వాటిని లారీలకు లోడ్ చేసి ఉదయం 4 గంటల సమయంలో మదనపల్లికి తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గమధ్యంలోని గోళ్లపల్లి వద్ద ఇన్నోవా కారు టైరు పేలడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న శ్రీనివాసులు, సాయిప్రతాప్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. తక్కిన 6 మంది గాయపడ్డారు. గమనించిన స్థానికులు బాధితులను 108 లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. వీరిలో నిజాం, మహబూబ్ బాషా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. మిగిలిన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికి త్సలు అందించారు. బి. కొత్తకోట పోలీ సులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండాలి : ప్రజలు భాగస్వామ్యం కావాలి

కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి శ్రీనివాసుల రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలో ప్రతి వీధి శుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డిలు అన్నారు. శనివారం కడప నగరంలో "వీధి శుభ్రత - ఆరోగ్య భద్రత" కార్యక్రమం కడప నగరంలోని 41, 42వ డివిజన్ రవీంద్ర నగర్ (కమల్ ఫ్యాన్సీ స్టోర్ వద్ద) ప్రారంభమైన "వీధి శు భ్రత - ఆరోగ్య భద్రత" కార్యక్రమం చల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు పరిశుభ్రత అత్యంత అవసరం అని తెలిపారు. ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. శుభ్రతతోనే అనారోగ్య సమస్యలను నివారించవచ్చని, కడప నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోందని తెలియజేశారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి, నీటి నిల్వలు, వ్యాధుల నివారణ కోసం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే, కడప మున్సిపల్ కార్మికుల నిరంతర కృషిని గుర్తించి వారిని ప్రత్యేకంగా సన్మానించారు. కడప నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో అధికారులు, కార్యకర్తలు, ప్రజలతో పాటు మున్సిపల్ కార్మికులందరూ ఐకమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్స్ చల్ల రాజశేఖర్,సూర్య నారాయణ,సుబ్బా రెడ్డి,బాల కృష్ణ రెడ్డి, డివిజన్ నాయకులు అఫ్జల్,రెడ్డయ్య పాలకొండ్రాయస్వామి టెంపుల్ చైర్మన్, గౌస్, వెంకటేష్, మహేష్, మల్లికార్జున, బాలు,జనార్దన్, మహేంద్ర ఆసిల్ గౌస్, రేడీకుమార్, అబ్దుల్ రెహమాన్, పవన్ కుమార్, కార్యకర్తలు మహీన్, సామిల్, సుహైల్, మెహబూబ్ హుస్సేన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.